శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కోర్టులో ఉద్యోగాలకు కంప్యూటర్ రాత పరీక్షలు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశాల మేరకు కంప్యూటర్ టెస్ట్ టెక్స్, స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, కాపీయిస్ట్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్, ప్రాసెస్ సర్వర్, ఆఫీస్ సబార్డినేట్ ఖాళీల పోస్టులను శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో భర్తీ చేయుటకు మూడు పరీక్ష కేంద్రాల్లో కంప్యూటర్ టెస్ట్ పరీక్షలు జరగనున్నట్లు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సి.యామిని మంగళవారం సాయంత్రం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె చాంబర్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి జనవరి 2వ తేదీ పరీక్షలు నిర్వహిస్తారని, ప్రతి పరీక్షా కేంద్రంలో నిర్ణీత పరీక్షా సమయాని కన్నా 15 నిమిషాలు ముందుగానే గేటు మూసివేయబడతాయని, పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులందరూ కనీసం 15 నిమిషాలు ముందుగా పరీక్షా కేంద్రాలకు రావాలని పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒక ప్రభుత్వ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా పరీక్షా కేంద్రముకు తీసుకురావాలని చెప్పారు. ఈ రిక్రూట్‌వమెంట్ పరీక్షలలో కేవలం అభ్యర్థి యొక్క మెరిట్ మాత్రమే ప్రాధాన్యతగా తీసుకుని ఎంపిక జరుగుతుందన్నారు. ఏ విధమైన ఇంటర్వ్యూలు ఈ రిక్రూట్‌మెంట్‌లో జరగవని తెలిపారు. కేవలం కంప్యూటర్ టెస్ట్ మార్కులపై మాత్రమే ఎంపిక జరుగుతుందని వివరించారు. స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3 , టైపిస్ట్, డ్రైవర్ లాంటి టెక్నికల్ అర్హత ఉన్న పోస్టులకు మాత్రమే స్కిల్ టెస్ట్ నిర్వహించబడుతుందని తెలిపారు. కంప్యూటర్ టెస్టలలో మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులను మాత్రమే స్కిల్ టెస్ట్‌కి పిలవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థి హాల్‌టిక్కెట్‌లో ఉన్న నిబంధనలను తప్పక పాటించాలని తెలిపారు. ప్రతి అభ్యర్థి హాల్ టిక్కెట్ డౌన్‌లోడింగ్ సంబంధించి ఏదైనా ఇబ్బంది కలిగితే 08632372752 నెంబరును సంప్రదించాలని కోరారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ చేసే ఎటువంటి ప్రలోభాలకు అభ్యర్థులు నమ్మి మోసపోవద్దన్నారు.

## నెల్లూరు-విజయవాడ మధ్య త్రీ స్టార్ బస్సు సర్వీసులు



**నెల్లూరు, డిసెంబరు20 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు నుండి విజయవాడకు ప్రయాణించే ప్రయాణీకుల సౌకర్యార్థం తమ డిపో నుండి త్రీస్టార్ బస్సు సర్వీసులకు ప్రారంభించనున్నామని ఆర్టీసీ నెల్లూరు -1 డిపో మేనేజర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. మగళవారం నగరంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేవలం 5.30 గంటల వ్యవధిలో నెల్లూరు నుండి సూపర్‌లగ్జరీ బస్సులో విజయవాడకు చేరుకోవ్చున్నారు. గతంలో ఈ ప్రయాణ సమయం ఎక్కువగా ఉండేదని, దీనిని ప్రయాణీకుల కోరిర మేరకు ఈ రూట్‌లో కావలి, ఒంగోలు, గుంటూరు వంటి మూడు స్టాపింగులను మాత్రమే ఏర్పాటుచేసి త్రీస్టార్ బస్సులను ప్రవేశపెట్టనున్నామన్నారు. ఈనెల 22వ తేదీనుండి నెల్లూరు ప్రధానబస్టాండులో ఉదయం 6 గంటలకు, 9గంటలకు, 11గంటలకు, మధ్యాహ్నం1.30 గంటలకు, 4 గంటలకు ఈ బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రయాణీకుల ఆదరణ పెరిగితే మరిన్ని నూతన బసు ్సలకు కూడా ఈ రూట్‌లో ఏర్పాటుచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆలాగే శబరిమల యాత్రీకుల కోసం ఇప్పటికే 16 బస్సులకు కేటాయింటచం ద్వారా సంస్థకు రూ.23 లక్షల రెవెన్యూ వచ్చిందన్నారు. అలాగే కార్తీకమాసం, పంచారామాలు తదితర ప్యాకేజీలను ప్రవేశపెట్టడం ద్వారా మరో రూ.8లక్షలకు పైగా రాబడి వచ్చిందన్నారు. ప్రయాణీకులు ఎప్పటిలాగానే తమను ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎకో టూరిజం పార్క్‌లు ఏర్పాటు



**ఆత్మకూరు, డిసెంబర్20ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలోని సోమశిల, సంగం బ్యారేజ్ వద్ద ,ఆత్మకూరు మేజర్ చెరువు సమీపంలో ఎకో టూరిజం పార్కులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని అటవీశాఖ సహకారంతో ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగనన్న పచ్చతోరణంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని మార్కెట్ కమిటీ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో జగనన్న పచ్చతోరణంలో భాగంగా 1.75లక్షల మొక్కలను నాటామన్నారు. సోమశిల ప్రాజెక్ట్‌లో బోటింగ్ ఏర్పాట్లుకు సన్నాహాలు చేస్తున్నామని, అదే క్రమంలో సంగం బ్యారేజ్ వద్ద ఆహ్లాదకర వాతావరణం నెలకొనేలా గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలోని ఆదూరుపల్లి, తెగచర్ల మార్గాల్లో జాతీయ రహదారుల సర్కిళ్ళ వద్ద గ్రీనరీ పెంపొందేలా అటవీశాఖ చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అల్లూరులో తిరునాళ్ళ చాటింపు



**అల్లూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త** అల్లూరు గ్రామదేవతలైన శ్రీ గంగమ్మ,శ్రీ కళుగోళమ్మ, శ్రీ పోలేరమ్మల ఉత్సవ మొదటి చాటింపు మంగళవారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలేరమ్మ అమ్మవారికి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దగొల్ల,పెద్ద మాదిగ, పెద్ద కాపు, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తుల సమక్షంలో మొదటి చాటింపు వేశారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి ముగ్గురు దేవతామూర్తులకు అల్లూరు ఊరు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో జనవరి 3వ తేది తిరునాళ్లు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. దీనికి అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవో చిట్టిబాబు, దేవస్థాన కమిటీ చైర్మన్ ఏలూరు శివకుమార్‌రెడ్డి, ఊటు గోవిందరెడ్డి, మేడా వెంకటేశ్వర్లరెడ్డి, అనంతరాజు ప్రభాకర్‌రాజు, అల్లూరు ఊరు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అమ్మవారు భక్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో మెళకువలు



**విడవలూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త** విడవలూరు మండలంలోని అన్నారెడ్డిపాళెం గ్రామంలో ఎప్ఎప్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసి ్టక్ ప్రాజక్ట్ మేనేజర్ బి మాలకొండయ్య ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. అనంతరం పొలంబడిలో మొక్కలని పరిశీలించి మొక్క పొడవు, వేరు వ్యవస్ద మిత్రపురుగులు,శత్రు పురుగులు పసిగట్టి పురుగు నివారణకోసం జడ్‌బిఎన్ఎప్ పొలానికి రసాయన పొలానికి మద్యగల వ్యత్యాసమును రైతులకు వివరించి చెప్పడం జరిగింది. ఈకార ్యక్రమంలో ఎన్ఎప్ఎంటి పుష్పరాజ్యం, ఎంసిఎలు ఎ లక్ష్మమ్మ, వి నాగలత, పిఆర్‌పిలు వి కృష్ణవేణి, డి సుగుణ, ఎల్2లు జి కవితారాణి,,కె మహే ంద్ర,టి మల్లికార్జున, ఐసిఆర్‌పిలు ఐబి వాలింటరీలు రైతులు పాల్గోన్నారు.

## మాతా, శిశు సంరక్షణ చర్యలు చేపట్టాలి

**నెల్లూరు డిసెంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో మాతా, శిశు సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య సూచించారు. మంగళవారం సంతపేటలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో కాన్పుల సందర్భంగా జరిగిన మాతృ మరణాల గురించి సమీక్షించారు. ఇటీవల ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృ మరణం గురించి విచారణ చేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి మహిళ గర్భం దాల్చినప్పుడు వారి వివరాలను ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సకాలంలో వారికి టీకాలు వేయించాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన డాక్టర్ కవిత, వసుంధర, డాక్టర్ ఉమాదేవి, డెమో అధికారి శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత, డీపీహెచ్ఎన్ఓ భూలోకమ్మ, స్టాటికల్ ఆఫీసర్ సహన పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు



**ముత్తుకూరు, డిశంబర్20, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిభిరాలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి అన్నారు.మంగళవారం పంటపాళెం పంచాయతిలో రెండవరోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.స్దానిక సర్పంచ్ ఆలపాక శ్రీనయ్య ఆద్వర్యంలో గడప గడపకు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేశారు.జగనన్న పచ్చతోరణంకింద ప్రతి ఇంటికి పండ్లమొక్కలను మంత్రి చేతులమీదుగ అందజేశారు.ఈసందర్బంగా మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత ముఖ్యమంత్రిగా వుండాలని కోరుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో ఎక్కడకు వెళ్ళినాసరి వై.సి.పి పాలనకు ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మన సి.ఎం జనవరి ఒకటినుంచి 2750రూపాయల లెక్కన పెన్షన్ దారులకు పంపిణిచేయడం జరుగుతుందన్నారు.ఆర్ధిక లోటుబడ్జెట్ ఉన్నప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పదకాలు పేదలకు అందిస్తున్న ఏముఖ్యమంత్రైనా వున్నారంటే వక్క జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు.స్దానిక సర్పంచ్ ఆలపాక శీనయ్య తన స్వంత డబ్బులతో గిరిజనులకు ఇళ్ళనిర్మాణానికి సహాయసహకారాలు అందించడం అభినందనీయమన్నారు.నాయకులందరు కలసికట్టుగా పంచాయతి అభివృద్ధికి కృషిచేయాలన్నారు మత్యకారేతర ప్యాకేజి అర్హులైవుండి సాంకేతిక కారణాలవల్ల రాకుండావుంటే వారికికూడా వెంటనే ప్యాకేజిని పంపిణీచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధనరెడ్డి,ఎం.పి.పి గండవరం సుగుణ, నాయకులు మారు సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌నాయుడు,ఉపసర్పంచ్ బ్రహ్మానందం, తహసిల్‌దార్ మనోహర్‌బాబు, వి,ఆర్,ఒ పోలయ్య,పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎం.పి.టి.సి విజయకుమార్ పాల్గొన్నారు.

# జిల్లా వైద్యారోగ్య శాఖకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పురస్కారాలు



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో స్వచ్ఛభారత్ అభియాన్ (కాయకల్ప), నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ స్టాండర్డ్స్ గుర్తింపు, లక్ష్య కార్యక్రమాల అమలులో జిల్లా వైద్యారోగ్య శాఖకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పురస్కారాలు లభించడం పట్ల వైద్యారోగ్య శాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో డిస్ట్రిక్ట్ క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వసతుల కల్పన, అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు, పరిశుభ్రతా చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. అనంతరం స్వచ్ఛభారత్ అభియాన్ (కాయకల్ప)లో జాతీయ స్థాయిలో పురస్కారాలు పొందిన ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి, ఉలవపాడు సీహెచ్‌సీ, రాష్ట్ర స్థాయిలో రామతీర్థం పిహెచ్‌సి, జిల్లా స్థాయిలో రాపూరు, పొదలకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు మొమెంటోలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ స్టాండర్డ్స్ గుర్తింపు పొందిన ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి, లక్ష్య కార్యక్రమాల అమలులో పురస్కారాలు పొందిన కావలిని, గూడూరు, కందుకూరు, ఆత్మకూరు వైద్యాధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కాయకల్ప అవార్డుల్లో భాగంగా జాతీయ స్థాయిలో రూ.20 లక్షలు, రాష్ట్ర, జిల్లా స్థాయిలో లక్ష రూపాయల చొప్పున నగదు పురస్కారాలను ఆయా ఆసుపత్రులకు అందజేయనున్నారు. డీఎంహెచ్‌వో పెంచలయ్య, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఎపంఎంఎస్ఐడీసీ ఈఈ విజయభాస్కర్, క్వాలిటీ అస్సూరెన్స్ ప్రతినిధులు భరత్, క్రాంతి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వతంత్ర పార్కులో సందర్శకులకు ఆహ్లాదాన్ని అందించాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** చారిత్రక నేపథ్యం కలిగిన స్వతంత్ర్య పార్కును సందర్శకులకు ఆహ్లాదాన్ని అందించేలా తీర్చిదిద్దాలని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత అధికారులను ఆదేశించారు. స్థానిక గాంధీబొమ్మ కూడలి సమీపంలోని పార్కును అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కులో ఆహ్లాదాన్ని పెంచేందుకు అవసరమైన పచ్చదనం, మొక్కల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి స ఆరించాలని సూచించారు. పార్కులో యువకులు, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు, ఆట వస్తువులు దెబ్బ తిన్న కారణంగా నూతన పరికరాలను వెంటనే అమర్చాలని కమిషనర్ ఆదేశించారు. పార్కు ప్రాంగణం మొత్తం అనునిత్యం పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేకంగా పారిశుధ్య నిర్వహహణ పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బృందావనం రెసిడెన్షియల్ హౌసింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 37మండలాల్లో రీసర్వే



**మర్రిపాడు, డిసెంబర్20ప్రభాతవార్త:** జిల్లాలో 37మండలాల్లో రీసర్వే కార్యక్రమం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మానాథ్ తెలిపారు. మర్రిపాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం భూ సమస్యలపై ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు జెసి హాజరై ప్రజా సమస్యలను తెలుసుకొని బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌వారి హయాంలో 112సంవత్సరాల క్రితం రెవెన్యూ రికార్డు తయారైందన్నారు. దీని మూలంగా చాలా గ్రామాల్లో భూసమస్యలు ఏర్పడుతూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరుగుతున్నారన్నారు. ఈసమస్యల శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జిల్లాలో ఈకార్యక్రమం 37మండలాల్లో శరవేగంగా జరుగుతుందన్నారు. మర్రిపాడు మండలంలో ఈ కార్యక్రమం ప్రారంభం కాకపోవడం వలన రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ముఖ్యంగా మండలంలోని ఐదు గ్రామాల నుంచి అధికసంఖ్యలో భూములకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని జెసి పేర్కొన్నారు. భూ సమస్యల్లో అధికంగా సర్వే నెంబర్ల మార్పు, కంప్యూటర్ అడంగల్ లో మార్కింగ్, భూ ఆక్రమణలు, ముటేషన్లలో తప్పులు జరిగాయని బాధితులు తమదృష్టికి తెచ్చారన్నారు. భూ సమస్యలు అధికంగా ఉన్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భూరికార్డులను పరిశీలించి సరిచేయాలని స్థానిక రెవెన్యూ అధికారులను జెసి ఆదేశించారు. మర్రిపాడు మండలంలో త్వరలోనే భూములకు రీసర్వే జరుగుతుందన్నారు. సర్వే జరిగే సమయానికి నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వమా, పట్టాదారుడా అని భూముల రికార్డులను పరిశీలించి తయారు చేయాలన్నారు. నెల్లూరు కేంద్రంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అర్జీలు వస్తున్నా యన్నారు. వాటి పరిష్కారం కొరకు మండల స్థాయిలో ఈ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. 2017-18లో ఈమండలంలో అక్రమ ముటేషన్లు జరిగాయని , భూ మీద రైతులు ఉన్నా సంబంధిత ధృవపత్రాలు ఉన్నా భూ ఆక్రమణదారులు సర్వే నెంబర్లను మార్చి ముటేషన్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలని తహసిల్దార్‌ను ఆదేశించామన్నారు. ఇప్పటికే రెండు క్రిమినల్ కేసులు నమోదు చేశామని రానున్న రోజుల్లో భూ సమస్యలపై రైతులకు నష్టం జరిగినా భూ ఆక్రమణదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జెసి కుర్మానాథ్ హెచ్చరించారు. ఈసందర్భంగా అధికారులకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భూ సమస్యలపై 132అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ పి.హేమంత్‌కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఆనందరావ్, ఆర్ఐ సురేంద్ర, విఆర్ఒలు, మండలంలోని రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు జననీరాజనం పలకాలి



**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త** వైసిపి రాక్షస పాలనకు చరమగీతం పాడేలా చంద్రబాబు పర్యటనకు జనం నీరాజనం పలికి ప్రత్యేకతను చాటిచెప్పాలని టిడిపి మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. కావలి మన్నెంగోపాలకృష్ణారెడ్డి కళ్యాణమండపంలో మంగళవారం రాత్రి చంద్రబాబు పర్యటన విజయవంతంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోమిరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో మూడు రోజుల పాటు టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన వుందన్నారు.కావలి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన కేక పుట్టించేలా విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అన్న ప్రతిష్టాకర కార్యక్రమాన్ని చంద్రబాబు చేపట్టారన్నారు. చంద్రబాబు పర్యటనకు జనం ఊహించని రీతిలో తరలివస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంపై కసి పెంచుకున్న ప్రజలు పరుగులు తీస్తూ చంద్రబాబుకు నీరాజనం పలుకుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో చంద్రబాబు పర్యటన కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమైందన్నారు. పోలీసులు మన నాయకుల్ని ముందుగా బైండోవర్ చేస్తూ పర్యటనకు అవరోదాలు సృష్టించాలని కుట్ర పన్నుతున్నారన్నారు. పోలీసుల రాజకీయాలకు ఇక ఫుల్‌స్టాప్ పెడతామన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ జగన్ వ్యతిరేక ఓటును చీల్చేది లేదని చెప్పడాన్ని తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో అరాచకం, దాడులు, తప్పుడు కేసులు, గూండాయిజం, రౌడీయిజం పేట్రేగిపోయిందన్నారు. జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు కసిగా వున్నారన్నారు. అందుచేత చంద్రబాబు కావలి పర్యటన విజయవంతం చేసి వైసిపి శ్రేణుల్లో గుబులు పుట్టించాలన్నారు. రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయకపోతే మీ పొలాలు, మీ ఇళ్ల అమ్ముకోలేరన్నారు. గ్రావెల్ తెచ్చుకోలేరన్నారు. కావలి ఎమ్మెల్యేకు రైట్, లెఫ్ట్‌ల పరిస్థితికి ప్రజలు తట్టుకోలేరన్నారు. అందుచేత కావలి నియోజకవర్గంలో ప్రజలు ఈ దోపిడీ పాలనకు స్వస్తి చెప్పి చంద్రబాబు పాలనకు స్వాగతం పలకాలన్నారు.

కావలి, కందుకూరు, కోవూరు (త్రిబుల్ కె)లకు పోటీలు పెడుతున్నామన్నారు. చంద్రబాబు ఆశీస్సులు అందుకునేలా పోటీలు పడుతూ విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జోన్ 4 ఇన్‌చార్జ్ అనగాని సత్యప్రసాద్, తెలుగుదేశం కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, ఉదయగిరి ఇన్‌చార్జ్ కంభం విజయరామిరెడ్డి, నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనూరాధ, తదితర నేతలు పాల్గొని మాట్లాడారు.

## చంద్రబాబు పర్యటనకు బ్రహ్మరథం పడుతున్న రాష్ట్ర ప్రజలు



**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నారా చంద్రబాబునాయుడు తప్ప మరెవరు కాపాడలేరన్న భావనతో రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పర్యటనలకు బ్రహ్మరథం పడుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. ఈ నెల 28,29,30 తేదిలలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన కందుకూరు, కావలి, కోవూరులో జరుగుతున్నందున కావలి మన్నెం గోపాలరెడ్డి కళ్యాణమండపంలో మంగళవారం రాత్రి సన్నాహక సదస్సు జరిగింది. ఈ సదస్సులో బీద రవిచంద్ర తనదైన శైలిలో మాట్లాడి టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని ఉత్తేజపరిచారు. కావలి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన విజయవంతం చరిత్ర సృష్టించాలన్నారు. ఇటీవల కాలంలో చంద్రబాబు పర్యటనలకు ఎండావాన, రాత్రి, అపరాత్రి అన్న తేడా లేకుండా ప్రజలు తండోపతండాలుగా కసితో తరలివచ్చి జగన్‌రెడ్డి అరాచక పాలనకు స్వస్తి చెబుతున్నామన్న ఇండికేషన్ ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. గత ఎన్నికలలో ఓటమి చవి చూసినప్పటికీ ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకొని అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుల కృషి తెలియజేశారు. 27 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడుగా దేశంలోనే ప్రత్యేకతను చాటిచెప్పిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనను ఛాలెంజ్‌గా తీసుకొని విజయవంతం చేద్దామన్నారు.

## ముద్దులు పెట్టిన జగన్ ధరలు పెరుగదలతో పిడిగుద్దులు చూపాడు



**కలిగిరి, డిసెంబర్20, ప్రభాతవార్త;** ముద్దులు కురిపించి అధికారంలోకి వచ్చిన జగన్ మామయ్య అదిక ధరలతో ప్రజలను పిడిగుద్దులు గుద్దారని తెలుగుదేశంపార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బీదా రవిచంద్ర తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కలిగిరి తెలుగుదేశంపార్టీ ఆద్వర్యంలో ఇదేంకర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది.ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలనుండి అపూర్వ ఆదరణ లబించింది. కలిగిరి టిడిపి కార్యాలయంనుండి కలిగిరమ్మ గుడివరకు జరిగిన ఈకార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్బంగా బొల్లినేని రామారావు మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రతిదీ బాదుడేబాదుడన్నారు. సామాన్యులు ఏవస్తువూ కొనలేని పరిస్తితి వచ్చిందన్నారు. నాత్యవసర ధరలో ఆకాశంలో ఉండగా రైతుపండించిన పంటలు అత:పాతాళంలో ఉన్నాయన్నారు.కూలీలకు పనిలేదు. ఇల్లుకట్టుకుందామంటే ఇసుకలేదు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. ఇలా చెపుకుంటూపోతే ఎక్కరి ముఖంలో సంతోషంలేదన్నారు.ఉదయగిరి నియోజకవర్గంలో 4సార్లు యంఎల్ఏనని చెప్పుకుంటున్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రజల సమస్యలు వదిలేసి పర్సెంటేజీలకు అధిక ప్రాదాన్యత ఇస్తున్నారన్నారు.ఇటీవల కురిసిన తుఫాన్లకు రైతులు నష్టపోతే పలకరించిన పాపాన పోలేదన్నారు. దళితులమీద కేసులు పెట్టించే స్తితికి మేకపాటి వచ్చారంటే పరిస్తితి అర్థం చేసుకోవచ్చన్నారు.క్రిష్టారెడ్డిపాళెంలో దళితుల సమాదుల్ని వైకాపానాయకులు ఆక్రమిస్తే న్యాయం చేయాల్సిందిపోయి వారిపైనే కేసులు పెట్టాలని పోలీసుకుచెప్పడం వైసిపి నేతలకే దక్కుతుందన్నారు.జాతీయ పోలిట్ బ్యూరోసభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ జగన్ బటన్ నొక్కేది ప్రజలకొసం కాదన్నారు. వారు ఎప్పుడూ చిరునవ్వులు చిందించడం లేదనే యవిషయం గ్రహించాలన్నారు.ఆర్టీసీ చార్జీలు అధికంగా పెంచినందుకా,గ్యాస్ ధరలు అదికంగా పెంచినందుకా , రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర పెంచనందుకా, రైతులు అమ్మకాలు జరిపిన దాన్యానికి డబ్బులు చెల్లించనందుకా, ఇసుక అధిక ధరలు అమ్మినందుకా ప్రజలుసంతోషంగా ఉన్నారా అని ప్రశ్నించారు.ఇలాంటి పనులవల్ల విసిగి వేసారిన ప్రజలకు కొంతైనా సాహాయ పడేందుకే టిడిపి జాతీయ అధ్యక్షుల పిలుపు మేరకు మనస రాష్ట్రంలో ప్రజలు పడే భాదలు చూడలేక ఇదేంకర్మ మన రాష్ట్రానికి అనేకార్యక్రమం చేపట్టడం జరిగిందనీ ఈ కార్యక్రమానికి ప్రజలు అధికంగా తరలి రావడం చూస్తుంటే 2024లో టిడిపి గెలుపు ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మాజీ శాసన సభ్యులు ఖభం విజయ రామిరెడ్డి, జిల్లానాయకులు కాకి ప్రసాద్, గంజం రాఘవేంద్ర, కలిగిరి మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం వెంకట క్రిష్ణారెడ్డి,చీమల తాతయ్య,చాగంటి జైరామిరెడ్డి, బొగ్గవరపు వేణు, రైతు నరేంద్ర,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి శూన్యం




**సైదాపురం, డిసెంబరు 20, పభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ పరిపాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన సైదాపురం పంచాయితీ పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఇదేం కర్మ కార్యక్రమంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత వైసీపీ పరిపాలనలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. ఒక్క అవకాశమంటూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నమ్మిన ప్రజలను మోసం చేశాడన్నారు. నిత్యావసర సరుకులు, కరెంటు బిల్లులు, ఇసుక తదితర సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరాజు, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లునాయుడు, పావులూరు పార్థసారథి నాయుడు, ప్రసాద్, నరమారు వెంకటేశ్వర్లురెడ్డి, కృష్ణమనాయుడు, రమణయ్యనాయుడు, కోటయ్య, దశయ్యనాయుడు, రమేష్‌బాబు, నరసరాజు, వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్ యాదవ్, సురేంద్ర, మోహన్‌రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు కొబ్బరి, మామిడి మొక్కలు పంపిణీ

**సైదాపురం, డిసెంబరు 20, పభాతవార్త:** మండల పరిధిలోని కృష్ణారెడ్డిపల్లి, తోచాం గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు శివరామయ్య, మోదుబోయిన రాజా, ఎంపీటీసీ శ్రీనివాసులు రైతులకు కొబ్బరి, మామిడి మొక్కలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీఐసీఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఇప్పటివరకు 14వేల కొబ్బరి మొక్కలు, 9వేల మామిడి మొక్కలను ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## 10 వేలు ఆర్థిక సహాయం అందజేత

**సీతారామపురం డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మండలంలోని బాలయపల్లి సచివాలయం పరిధిలోని పోకలవా రిపల్లి గ్రామంకు చెందినఅప్పని వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా ఆయన భార్య సుబ్బమ్మకు వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం కింద 10 వేల రూపాయాలను మంగళవారం అందించారు .ఈకార్యక్రమంలో బాలయపల్లి ఉపసర్పంచ్ కర్రా ప్రకాశం,వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రతాప్,వాలింటరీలు తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి మహిళా నేతను బెదిరించిన వారిని కఠినంగా శిక్షించాలి

**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** బిజెపి కావలి పట్టణ మహిళా నేత పద్మావతి శ్రీదేవిని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి చంపుతామని బెదిరించడం దుర్మార్గమని వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. జగన్‌కు జై...వైసిపికి జై అనకపోతే భార్యాభర్తలని చంపుతామని బెదిరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రశాంతంగా వుండే కావలిలో పులివెందుల రౌడీరాజ్యాన్ని జనసేన ఎట్టి పరిస్థితులలోనైనా అడ్డుకుంటుందని హెచ్చరికలు చేశారు. కావలి డిఎస్పీ వెంటనే దోషులను పట్టుకొని శిక్షించాలన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**సీతారామపురం డిసెంబర్ 20 ప్రభాతవార్త:** సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాద్యాయుడుగా పనిచేస్తు అకాల మృతి చెందిన కొడవటికంటి సుందరం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కొడవటి కంటి సుందరం చారిటబుల్ ట్రస్టు ద్వారా మంగళవారం సీతారామపురం పంచాయితీ పరిధిలోని పండ్రంగి గ్రామంలో ఉన్న ఎస్‌టి కుటుంబాలకు ట్రస్టు అధినేత సర్పంచ్ కొడవటి కంటి బాగ్యమ్మ దుప్పట్లు పంపిణీ చేశారు.దీనితోపాటు బోజనం కూడా ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి పర్యావరణం ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపుతు పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తునే తమ ట్రస్టుద్వారా సొంత నిధులతో పేదలకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అఖిలపక్ష నేతలకు క్వారీ వల్ల జరిగే నష్టాలు కనపడవా




**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** జలదంకి మండలం గోపన్నపాళెంలో అధికార పార్టీ నేతలు వరి పంటను ధ్వంసం చేశారని పరిశీలనకు వచ్చిన జలదంకి మండల అఖిలపక్ష నేతలకు అన్నవరం క్వారీ వల్ల రైతులకు జరుగుతున్న నష్టాలు కనపడవా అంటూ జలదంకి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేంద్రచౌదరి, గట్టుపల్లి ఉపసర్పంచ్ గుమ్మళ్లంపాటి సుబ్బారావులు ప్రశ్నించారు.కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జలదంకి మండలంలో నిజనిర్ధారణ పేరుతో అఖిలపక్ష నేతలు గోపన్నపాళెంలో పర్యటించి రైతు పంటను పరిశీలించారన్నారు. అసలు అక్కడ ఏమి జరిగిందో తెలుసుకోకుండా వారికి వచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఒక రైతుకు అన్యాయం జరిగిందని మాట్లాడుతున్న ఈ అఖిలపక్ష నేతలు అన్నవరం క్వారీ వల్ల రైతులకు జరుగుతున్న నష్టాలను కూడా ప్రశ్నించకపోవడం దేనికి సంకేతమన్నారు. క్వారీ వల్ల జరుగుతున్న ఇబ్బందులను ప్రశ్నించిన గట్టుపల్లి ఉపసర్పంచ్ గుమ్మళ్లంపాటి సుబ్బారావుని చంపేస్తామని బెదిరిస్తే ఈ అఖిలపక్ష నేతలు ఎందుకు పరామర్శించలేదో చెప్పాలన్నారు. ఈ క్వారీ నిర్వాహకుల వల్ల తనకు ప్రాణహాని వుందని పోలీసులకు తెలియజేసినా రక్షణ లేదన్నారు. ఈ సమావేశంలో చింతలపాళెం గ్రామస్తులు మల్లికార్జున పాల్గొన్నారు.

## అక్రమ తవ్వకందారులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు

**చేజర్ల, డిసెంబర్20ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లి గ్రామదేవత ఆదూరమ్మతల్లి గుడి సమీపంలోని అటవీభూముల్లో తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు మంగళవారం చేజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుడికి సమీపంలోని రెండు ప్రాంతాల్లో ఈ తవ్వకాలు జరిపారు . గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పూజలు నిర్వహిస్తున్నారని అటవీశాఖ ,పోలీసు అధికారులకు తెలియజేశామని, ఈనెల 13న అర్ధరాత్రి సమయంలో రెండు ప్రాంతాల్లో జెసిబితో తవ్వకాలు జరిపారని ఈవిషయమై అధికారులకు సమాచారం ఇచ్చామని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు ఆఫిర్యాదులో కోరారు.

## కోనలో వైభవంగా నృసింహ స్వామికి స్వాతి నక్షత్ర వేడుకలు



**పెంచలకోన(రాపూరు), డిసెంబరు 20 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో మంగళవారం స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల కు స్వామి వారి మూలమూర్తికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి చందనాల ఒకారం నిర్వహించారు. అనంతరం ప్రత్యే కంగా స్వామి వారికి పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికి నృసింహ హోమ ం వేదపండి తులు నిర్వహించారు. తదుపరి స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికిఅత్యంత ప్రీతి ప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై వుంచి స్వామి వారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఒ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జాతియ స్థాయి రగ్బీ పోటీలకు రాపూరు విద్యార్థినీ వాణీ

**రాపూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త:** జాతియ స్థాయి రగ్బీ పోటీలకు రాపూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అడసనపల్లి వాణీ ఎంపికైనట్లు బాలిక తల్లితండ్రులు తెలిపారు. జిల్లా స్థాయి రగ్బీ పోటిలు పొదలకూరులో నిర్వహించగా ఈ విద్యార్థినీఅందులో గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ప్రకాశం జిల్లా అకివీడులో జరిగిన రాష్ట స్థాయి పోటీలకు ఎంపికై అక్కడ జరిగన పోటీలలో జాతియ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 21,22తెదిలలో గుజరాత్ రాష్టంలోని గాంధినగర్‌లో జరిగే జాతియ స్థాయి పోటీలలో ఈ విద్యార్థినీ పాల్గోంటున్నట్లు వారు తెలిపారు. జాతియ స్థాయి పోటీలకు గెలుపొందిన విద్యార్థినీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రేణుక, వ్యాయ మయఉపాధ్యాయులు డిఆర్.విజయకుమారి, ఈతర ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు, ప్రత్యేకంగా అభినందనలు తెలియ చేశారు.

## వవ్వేరు రూరల్ బ్యాంకు క్యాలెండర్ విడుదల



**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు రూరల్ కో ఆపరేటివ్ బ్యాంకు క్యాలెండర్ నుకోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రస న్నకుమార్‌రెడ్డి విడుదల చేశారు. అందరికి క్యాలెండర్లుపంచిపెట్టారు.ఈకార య్రక్రమంలో వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా శ్రీనివాసు లురెడ్డి,పెన్నాడెల్టా ప్రాజక్టు ఛైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బుచ్చి పురపాలక సంఘం ఛైర్మన్ మోర్ల సుప్రజ,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిడిఒ నరసింహరావు,తహసిల్దారు ప్రమీలమ్మ, సీనియర్ నాయకులు ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి,టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మోర్ల మురళీ, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,వైస్ ఛైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితమ్మ, వైస్ ఛైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు షేక్ .షకిలా బేగం,చీర్ల ప్రసాద్‌యాదవ్,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,అందె ప్రత్యూషా, బిట్రగుంట ప్రమీలమ్మ, బెల్లం మల్లారెడ్డి, నాగరాజు,శ్రీదేవి, యానాదిరెడ్డి, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటిం గ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ రఘరామయ్య, చీమల జనార్దన్, సిఐ కోటేశ్వరరావు,మైనార్టీ నాయకులు అల్లాబక్షు,కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్షు, ఇర్షాద్ , డాక్టర్ అల్లాబ క్షు, శ్రీకాంత్‌రెడ్డి వైసిపి నాయకురాలు బట్టా ప్రవల్లిక, సర్పంచ్ రజినీకాంత్,పలువురు వైసిపినా యకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వర్గీకరణపై బిజెపి ఇచ్చిన హామీ నెరవేర్చాలి



**కావలి, డిసెంబరు 20 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై బిజెపి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పి) నేతలు డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద ఎంఎస్‌పి ఆధ్వర్యంలో మంగళవారం మహాదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోచిపాతల వెంకటేశ్వర్ల మాదిగ, నాయకులు చేవూరి వరప్రసాద్, కత్తి శివయ్య, జానకి, ఎమ్మార్పీఎస్ చేవూరి కిరణ్, మందా వెంకటేశ్వర్ల మాదిగ తదితరులు పాల్గొని ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి జాతీయ అధ్యక్షులు మందా కృష్ణమాదిగ పిలుపు మేరకు కావలిలో మహాదీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బిజెపి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారంభం నుండి బిజెపి ప్రతిపక్ష హోదాలో ఆనాటి ప్రభుత్వం వత్తిడి తెచ్చిందన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గీకరణపై నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వహించడం దారుణమన్నారు. ఎలాంటి పోరాటం లేని అగ్రవర్ణ పేదలకు ఉద్యోగ నియామకాలలో పది శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలలో అన్ని రాజకీయ పార్టీల నేతలు ఎస్సీ వర్గీకరణ విషయంపై చర్చకు డిమాండ్ చేయాలని కోరారు.

## సియం జగన్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి



**రాపూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని రాపూరు యంపీపీచెన్ను బాలకృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన రాపూరు లోని మండల ప్రజా పరిషత్ కార్యయలయ ంలోఆయన మంగళవారం వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యంపీపీ చెన్ను మాట్లాడుతూ వెంకటగిరి ఏమ్మెల్యే ఆనం రామానారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రివైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుదవారం ఉదయం 9 గంటలకు దివంగత ముఖ్యమంత్రివైఎస్ రాజశేఖర్ రెడ్డి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, మండల ప్రజాపరిషత్ కార్యలయంఆవరణలో భారీ కేక్ కటింగ్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుపండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున వైసిపి పార్టీ నాయకులు, పాల్గోని రక్తదానం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## తైక్వాండో పోటీలలో సత్తా చాటిన ఈస్ట్‌ఉడ్స్ స్కూల్ విద్యార్థులు.



**కలిగిరి,డిసెంబర్20, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని ఈస్ట్ ఉడ్‌స్కూల్ విద్యార్థులకు తైక్వాండ్ పోటీలలో తమ చత్తా చాటారు.మంగళవారం నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన ట్రైక్వాండ్ బెల్ట్ పరీక్షల్లో ఈస్ట్‌ఉడ్ స్కూల్ విద్యార్థులుతమ ప్రతిభ చాటినట్లు పాఠశాల చైర్మన్ పి మదుబాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన బుదవారం విలేఖర్లతో మాట్లాడుతూ తమ స్కూల్ నుండి 30మంది విద్యార్థులు పై విభాగంలో పాల్గొనగా అందులో 10మంది విద్యార్థులు ఎల్లో ,14మంది ఎల్లో,6మంది గ్రీన్ బెల్ట్ఆదించడం జరిగిందన్నారు. ఈసందర్బంగా విజయంసాదించిన విద్యార్థులను పలువురు ఉపాధ్యాయులు అభినందించడం జరిగిందన్నారు.

## భూరక్ష పథకం రైతులకు ఎంతో మేలు




**ఆత్మకూరు, డిసెంబర్20ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్ష పథకం తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు గత కొన్ని నెలలుగా మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసిన చోట్ల రీసర్వే చేసి భూవివాదాలు సమసిపోయేలా చర్యలు చేపట్టారన్నారు. ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులైన రైతులకు ఈ హక్కు పత్రాలతో భవిష్యత్తులో రుణాలు లభిస్తాయని వ్యవసాయం సులభతరం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టితో ఆలోచించి రీసర్వే చేయించడం సంచలనాత్మక నిర్ణయమన్నారు. బ్రిటీష్‌ప్రభుత్వం గత 110 సంవత్సరాల క్రితం భూముల సర్వే జరిపిందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వే జరుపనుండడంతో అసలైన రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రెవెన్యూ, వ్యవసాయాధికారులకు రైతులకు సంబంధించిన భూములను ప్రభుత్వ పథకాల కోసం గుర్తించడం సులభతరమవుతుందన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సచివాలయాల్లో ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు. ఆత్మకూరు నుడా పరిధిలో చేరడంతో 15వేల ఇళు ్ళ అదనంగా రానున్నాయని, లబ్ధిదారులను గుర్తించి వారికి అనుమతులు మంజూరు చేయనున్నామన్నారు. మున్సిపల్ పరిధిలో పలు లే అవుట్లు ఏర్పడతాయని , వాటిలో ప్రభుత్వ భూములు, కాలువ పోరంబోకు భూములు కలిపి లేఅవుట్లు వేస్తుండడంతో వాటిని కొనుగోలు చేసే లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు ఓ కమిటీగా ఏర్పడి లే అవుట్లు ఏర్పాటుకు వారి అనుమతులు పొందేలా చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒకు సూచించారు. అనంతరం భూరక్ష పథకం ద్వారా నియోజకవర్గంలోని త్మకూరు, చేజర్ల, అనంతసాగరం, సంగం, ఏఎస్‌పేట మండలాల్లో రీ సర్వే చేసి లబ్ధిదారులైన రైతులకు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణకుమారి, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, మున్సిపల్ చైర్మెన్ గోపవరం వెంకటరమణమ్మ, వైఎస్ఆర్‌సిపి నాయకులు , కార్యకర్తలు అన్ని మండలాల ఎంపిపిలు, జడ్పీటిసి సభ్యులు, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## యంపీపీ చెన్నుకు అశా వర్కర్ల ఆత్మీయ సత్కారం



**రాపూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త:** రాపూరు మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డిని మంగళవారం రాపూరు మండలంలోనూతనంగా అశా వర్కర్‌లుగా ఎంపికైనా వారు ఘనంగా సత్కరించారు. రాపూరు మండల సమావేశమందిరంలో కార్యకర్తలతో సమావేశంలో వున్న యంపీపీ బాలకృష్ణా రెడ్డికి శాలువా కప్పి, స్వీట్లు అందజేసి అభినందనలు తెలియచేశారు. తమకు అశా వర్కర్‌లుగా ఉద్యోగాలను కల్పించిన చెన్ను బాలకృష్ణా రెడ్డికి, వెంకటగరి ఎమ్మేల్యే అనం రామనారాయణ రెడ్డికి ఈ సందర్బంగా వారు ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగలి గ్రామ అశా కార్యకర్తలు ముత్యం మౌనిక, యల్లంపల్లి కోటేశ్వరమ్మ, పంగిలి నాయకుడు కూకాటి పెంచలయ్య, వైసిపి మండల నాయకుడు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి తదితరులున్నారు.

## మొక్కలు నాటండి సిఎం సంకల్పాన్ని నేరవేర్చండి



**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పాన్ని నెరవేర్చాలని బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ఈనెల 21 ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బర్తడే సందర్భంగా ఈకార య్రక్రమాన్ని ఉద్యమంలా చేయాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మన ఆదర్శ ముఖ్యమంత్రికి బాసటగా నిలవాలని ఆమె కోరారు. ఈకార య్రక్రమంలో వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు ఛైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బుచ్చి పురపాలక సంఘం ఛైర్మన్ మోర్ల సుప్రజ, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ,ఎంపిడిఒ నరసింహరావు,తహసిల్దారు ప్రమీలమ్మ, సీనియర్‌నాయకులు ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి,టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మోర్ల మురళీ,మండలపార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,వైస్ ఛైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితమ్మ, వైస్ ఛైర్మన్ షేక్ షాహుల్,కౌన్సిలర్లు షేక్ .షకిలా బేగం,చీర్ల ప్రసాద్‌యాదవ్,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,అందె ప్రత్యూషా,బిట్రగుంటప్రమీలమ్మ,బెల్లం మల్లారెడ్డి, నాగరాజు,శ్రీదేవి,యానాదిరెడ్డి,పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ రఘరామయ్య, చీమల జనార్దన్, సిఐ కోటేశ్వరరావు,మైనార్టీ నాయకులు అల్లాబక్షు,కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్షు, ఇర్షాద్ , డాక్టర్ అల్లాబక్షు, శ్రీకాంత్‌రెడ్డి వైసిపి నాయకురాలు బట్టా ప్రవల్లిక, సర్పంచ్ రజినీకాంత్ , పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వంద సంవత్సరాల చరిత్రలో భూరీసర్వే ఒక అద్భుతం



**బుచ్చి డిసెంబర్ 20 ప్రభాతవార్త** వంద సంవత్సరాల చరిత్రలో ఎవ్వరు పట్టించుకోని ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పట్టించుకొని భూ రీసర్వే చేయించి రైతులకు ఎంతో మేలు చేశారని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు. ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో జరిగి జగనన్న భూ రీసర్వే పట్టాల పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఈకార్యక్రమాన్నిరెవిన్యూ అధికారులు ఎంతో శ్రమ పడి చేశారని వారిని అభినందించారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయానికి పెద్ద పీట వేయడం జరిగింది. అదే బాటలో జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి పెద్ద పేట వేస్తు రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నారని తెలిపారు. భూముల విషయంలో అన్నదమ్ములు సైతం తగాదాలకు దిగి నానా ఇబ్బందులు పడేవారు అటువంటివి జరగకుండా ఉండాలని భూసర్వే కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు ఎంతో మేలు చేశారని అన్నారు. ఇంత మంచి పనులు చేస్తుంటే చంద్రబాబు కావాలని లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన లాగే ఆయన దత్తత పుత్రుడు కూడా లేని పోని విమర్శలు చేస్తున్నారని వారిని ఎవ్వరు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని 14 రెవిన్యూ గ్రామాలుండగా 7 రెవిన్యూ గ్రామాలు రీసర్వే పూర్తి చేయడం జరిగింది. 10163 ఎకరాలకు సంబంధించి పట్టాలు ఇస్తున్నాం. 5 గ్రామాలకు సంబంధించి 955 పట్టాలు ప్రస్తుతం ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, బుచ్చి పురపాలక సంఘం చైర్మన్ మోర్ల సుప్రజ, ఎంపిడిఒ నరసింహరావు, తహసిల్దారు ప్రమీలమ్మ, సీనియర్‌నాయకులు ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మోర్ల మురళీ, మండలపార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితమ్మ, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు షేక్ .షకిలా బేగం, చీర్ల ప్రసాద్ యాదవ్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, అందె ప్రత్యూషా, బిట్రగుంటప్రమీలమ్మ, బెళ్లం మల్లారెడ్డి, నాగరాజు, శ్రీదేవి, యానాదిరెడ్డి, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ దేవస్దానం ట్రస్టుబోర్డు మెంబర్ రఘురామయ్య, చీమల జనార్దన్, సిఐ కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు అల్లాబక్ష్, కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్ష్, డాక్టర్ అల్లాబక్ష్, వైసిపి నాయకురాలు బట్టా ప్రవల్లిక, సర్పంచ్ రజినీకాంత్ , పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇనాం భూముల పరిశీలన



**బిట్రగుంట, డిసెంబరు 20 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీలోని అక్కరాజు వారికండ్రికకు చెందిన ఇనాం భూములను కావలి ఆర్డీవో శీనానాయక్ మంగళవారం పరిశీలించారు. ఇనాం భూములలో తలెత్తిన వివాదాలను పరిష్కరించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచించిన మేరకు ఆయన పరిశీలన చేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19వ తేదిన అక్కరాజువారికండ్రికకు వెళ్లిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి రైతులు ఈ విషయంపై తలెత్తిన వివాదాన్ని ఆయన దృష్టికి తీసుకుపోగా ఆర్డీవోని దీన్ని పరిశీలించమని కోరడంతో దానికి స్పందించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి నివేదికను తనకు నివేదించాలని ఆర్డీవో తహశీల్దార్ లక్ష్మీనారాయణను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో ఇటీవల తుఫాన్‌కు దెబ్బతిని చేపడుతున్న ఇరిగేషన్ పనులను తనిఖీ చేశారు. ఆయన వెంట రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటాలి



**కావలి రూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కావలి డివిజన్ అటవీ శాఖ ఆధ్వర్యంలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని కావలి రూరల్ మండలం గౌరవరం సమీపంలో వున్న ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు వద్ద నిర్వహించారు. అక్కడ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్‌లు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఆక్సిజన్ కోసం మహానగరాలలో ఏ విధంగా ఇబ్బందిపడుతున్నారో అందరికి తెలిసిన విషయమేనన్నారు. కాలూష్యం బాగా పెరిగిపోతుందన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ కొరతతో ఎంతో ఇబ్బందులు పడడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని మొక్కలు నాటడం సంతోషంగా వుందన్నారు. మొక్కలు, చెట్ల అవసరాలను తెలియజేయడానికి విద్యార్థుల మధ్య మొక్కలు నాటే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఫారెస్ట్ రేంజర్ మోహన్‌రావు, ఆర్ఎస్ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో కోవూరుకు మరింత పేరు తేవాలి



**కోవూరు, డిసెంబరు 20ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడి జన్మదినం సందర్భంగా విజయవాడలో బుధవారం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే కోవూరు నియోజకవర్గ వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులు మరింత పేరు తెచ్చేలా కృషి చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్రస్థాయికి ఎంపికైన కోవూరు నియోజకవర్గ వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులకు తన సొంత నిధులు వెచ్చించి క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు వీటిని క్రీడాకారులకు అందించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో కూడా కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన స్త్రీ, పురుషుల కబడ్డీ, వాలీబాల్ క్రీడా జట్లు ప్రతిభ కనబరిచి జోన్‌స్థాయిలో బాపట్లలో జరిగిన పోటీల్లో కూడా ప్రథమ స్థానం సాధించి విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయ పోటీలకు ఎంపిక కావడం కోవూరు నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తిని రాష్ట్రస్థాయి క్రీడల్లో కూడా కనబరిచి కోవూరుకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమేష్‌బాబు, యువజన విభాగం అధ్యక్షుడు ఎం. చిరంజీవి, బీసీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, శివకుమార్‌రెడ్డి, సాయికుమార్‌లు ఉన్నారు.

## విద్యుత్ పొదుపులో పడుగుపాడు పంచాయతీకి రాష్ట్రస్థాయి అవార్డు



**కోవూరు, డిసెంబరు 20ప్రభాతవార్త :** విద్యుత్ పొదుపు ప్రత్యామ్నాయ వనరులకు సంబంధించి కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ మంగళవారం విజయవాడలో జరిగిన ఇంధన పొదుపు వారోత్సవాల్లో రాష్ట్రస్థాయి అవార్డును విద్యుత్ శాఖ కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి పంచాయతీ అధికారి బి. చిరంజీవి, ఉపసర్పంచ్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

## రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు



**కోవూరు, డిసెంబరు 20ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైసీపీ పరిపాలనలో రాజారెడ్డి రాజ్యాంగమే అమలవుతుందని, మహిళలకు, చిన్నారులకు ప్రాణరక్షణ కూడా లేకుండా పోతుందని , ఎక్కడ చూసినా మాఫియాల మయమే తప్ప ప్రభుత్వ పరిపాలన సవ్యంగా జరిగిన దాఖలాలు లేవని జిల్లా పార్టీ అధ్యక్షుడు అజీజ్ అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పరిపాలనలో రాష్ట్రంలోని ఏ ప్రజానీకం కూడా సంతోషంగా లేరన్నారు. ప్రదానంగా ఉద్యోగస్తులకు 1వ తేది సక్రమంగా జీతాలు కూడా పడని దాఖలాలు లేవన్నారు. ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు, రాజకీయ నేతలు ఈ వైసీపీ పాలనలో ప్రచారం చేసే హక్కు కూడా కోల్పోయారన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్ష నేతలపై ఉన్నా వైసీపీ దాదాగిరి, గూండాయిజం కారణంగా ప్రతిపక్ష నేతలకు సైతం రక్షణ కరువైందన్నారు. ఈ నెల య28, 29 30 తేదీల్లో జిల్లాలో జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను సమిష్టిగా విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నా రైతు సమస్యలను ప్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా చంద్రబాబు సభలకు స్వచ్ఛందంగా ఊహించని విధంగా ప్రజలు హాజరై ఆయనకు నీరాజనాలు పడుతున్నారని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కోవూరులో జరిగే 30వ తేది పర్యటనను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు జి. కన్నబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి ఉన్నారు.

## కారుణ్య నియామకాలు చేపట్టండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించే దిశగా కారుణ్య నియామకాలను బాధ్యతగా చేపట్టాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ చాంబర్‌లో మంగళవారం డిప్యూటీ కమిషనర్, సెక్రటరీ, మేనేజర్, అన్ని విభాగాల సూపరింటెండెండింగ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల్లో అర్హులైన వారికి ప్రమోషన్ అందించి ఉన్నత స్థాయి బాధ్యతలు కల్పించాలని తెలిపారు. కార్పొరేషన్‌లో అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలమని, ఆ దిశగా దస్త్రాలను వేగవంతంగా సంసిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సెక్రటరీ హేమావతి, మేనేజర్ ఇనాయతుల్లా, అన్ని విభాగాల సూపరిండెంటెండింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీలను దగా చేస్తున్న జగన్



**నెల్లూరు డిసెంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం** ఎస్సీలకు భారత రాజ్యాంగం ప్రకారం అందాల్సిన రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నా ఏపీలో జగన్ ఎస్సీలకు మాయ మాటలు చెప్పి అతి దారుణంగా మోసం చేస్తున్నాడని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు మండిపడ్డారు. మంగళవారం నగరంలోని బిజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ విరుద్ధంగా పనిచేస్తోందన్నారు. దేవాదాయ శాఖకు చెందని భూములు షాపింగ్ కాంప్లెక్స్‌ల పేరుతో లీజు ప్రాతిపదికన కేటాయించే క్రమంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దీనిపై అనేకసార్లు జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదన్నారు. త్వరలో బిజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేడతామన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్ దీనిపై పలుసార్లు మాట్లాడినా అధికారంలోకి వచ్చిన అనంతరం దాని ఊసేలేదన్నారు. ఎస్సీల కోసమే తాను ఉన్నానని జగన్ చెప్పి అధికారంలోకి వచ్చి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అమలు జరుగుతున్నటు వంటి సంక్షేమ పథకాలు రద్దుచేసి ఎస్సీల ఆర్థిక మూలాలను దెబ్బతీశాడని ఆరోపించారు. బిఏఎస్ బెస్ట్ అవైలబుల్ స్కూల్ అనే పథకం ద్వారా ఎస్సీలకు ఉత్తమ విద్యను అందించే పథకాన్ని రద్దు చేశారన్నారు. ఐఏఎస్, ఐపిఎస్ లాంటి ఉద్యోగాలకి వెళ్ళే ఔత్సాహికులకు రూ.లక్షా 20వేలు ఒక్కో అభ్యర్థికి ఇచ్చి, దేశంలోని ప్రఖ్యాత కోచింగ్ సెంటర్లలో శిక్షణ ఇప్పిచ్చేటువంటి పథకాన్ని కూడా తొలగించడం జరిగిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యను తుంగలో తొక్కి ఎస్సీల అభివృద్ధిని జగన్ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి కొనుగోలు, రూ.50లక్షలు ఎన్ఎస్ఎఫ్‌డిసీ, పారిశుద్ధ్య కార్మికుల అభివృద్ధికి ఎన్ఎస్‌కెఎఫ్‌డిసీ పథకాలను రద్దు చేశాడన్నారు. కేంద్ర ఎస్సీల అభివృద్ధి కోసం అందిస్తున్న ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను సైతం పక్కదారి మళ్ళించి ఎస్సీల అభివృద్ధి నిరోధకుడిగా జగన్ తయారయ్యాడని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఎస్సీ మెర్చా జిల్లా అధ్యక్షుడు దర్సిగుంట.వాసు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురవయ్య, బిజేపీ జిల్లా కార్యదర్శి కుడుముల.గిరికుమార్‌గౌడ్, బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అశోక్, మండల అధ్యక్షుడు మస్తాన్, మండల ప్రధాన కార్యదర్శి రమణమూర్తి, బిజేపీ నాయకులు సాంబశివారెడ్డి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు సాధిద్దాం



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధమైన పారిశుధ్య నిర్వహణను చేపట్టి, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకు సాధిద్దామని కమిషనర్ డి.హరిత ఆకాంక్షించారు. కమిషనర్ కార్యాలయంలో ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గార్బేజ్ ఫ్రీ సిటీగా రూపొందించేందుకు పారిశుధ్య నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను పాటిస్తూ ఉన్నత ఫలితాలను పొందుదామని తెలిపారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల సమిష్టి కృషితో గత ఏడాది సాధించిన ర్యాంకు కన్నా ఉత్తమమైన ర్యాంకును ఈ ఏడాది సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, ఆరోగ్య శాఖల సమన్వయంతో స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గార్బేజ్ ఫ్రీ సిటీగా నెల్లూరు సిటీని తీర్చిదిద్దాలని కమిషనర్ సూచించారు. సచివాలయ శానిటేషన్ కార్యదర్శులపై ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించి యూజర్ చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు సంపత్‌కుమార్, శ్రీనివాస్, సంజయ్, హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి -జగనన్న సంకల్పాన్ని నెరవేర్చండి



**ఉదయగిరి, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గండిపాళెం బాలుర గురుకుల పాఠశాలలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మొక్కలు నాటి ప్రారంభించారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగాగురుకుల పాఠశాలలో సుమారు 2 వందల మొక్కలు నాటి సంరక్షించే విధంగా చేయాలని ప్రిన్సిపల్ మురళీకృష్ణకు సూచించారు. గురుకుల పాఠశాలకు చుట్టు ప్రహరిగోడ ఉన్నందున నీటి వసతి బాగుంది కనుక మొక్కలు ఖచ్చితంగా రాబోయే రోజులలో పెద్ద చెట్లుగా మారి రాబోయే తరానికి మంచి ఫలాలు అందిస్తాయని తెలిపారు. అలాగే గురుకుల పాఠశాలకు బాలుర బోజనశాలను మరియు స్కూల్‌లోపల సిమెంట్‌రోడ్లను మంజూరు చేయించి నిధులు వచ్చే విధంగా చేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన 21వ తేది సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఉదయగిరి క్యాంపు కార్యాలయంలో నియోజవకర్గంలోని అందరికి విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతు సిఎం జగన్ 50 వ పుట్టినరోజు సందర్భంగా 50 కేజిల కేకును రాజకీయాలలోకి వచ్చి 11 సంవత్సరాలు కారణంగా 11 అంతస్తులు ఉండే విధంగా కేకును తయారు చేయించినట్లు తెలిపారు. కనుక నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని విందుబోజనం చేయాలని ఆమెకోరారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ రేంజి అధికారి టి ఉమా మహేశ్వరరెడ్డి, ఎండిఒ ఐజాక్ ప్రవీణ్, సిఐ గిరిబాబు, ఎస్ఐ బాజిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ మురళీకృష్ణా, గండిపాళెం సర్పంచ్ రాపల్లి భారతీ, వైసిపి నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వర్లు, ఖాజాఫీర్, రాపల్లి తిరుపతి, వాలింటరీలు, పంచాయితీ కార్యదర్శులు, స్కూల్ విద్యార్దులు, స్కూల్ అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అన్ని శాఖలు నిర్వీర్యం



**కోవూరు, డిసెంబరు 20ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని శాఖలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని , ప్రజల సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యారని, ఇదేమి కర్మరా రాష్ట్రానికి అని , ప్రజలు ఎక్కడ చూసినా బహిరంగంగా చర్చించుకుంటున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు. ఏ పథకంలో చూసినా అవినీతే తప్ప ఇంకేమీ లేదన్నారు. ప్రచార ఆర్భాటానికే కోట్లాది రూపాయల నిధులు ముఖ్యమంత్రి ఖర్చు పెడుతున్నారన్నారు. ఇటీవల మాండూస్ తుపాను జిల్లాకు వస్తే ఈ కారణంగా వరి, పొగాకు పూర్తిగా దెబ్బతింటే ఒక్క ఎమ్మెల్యే గానీ, వ్యవసాయ శాఖ మంత్రిగానీ పొలంలోకి వెళ్లి రైతులను పలకరించిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల రైతులు ఆరుముడిగా ధాన్యాన్ని అమ్ముకుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇంకా జిల్లాలో అనేక మంది రైతులకు రవాణా ఖర్చులు నేటికీ చెల్లించిన దాఖలాలు లేవన్నారు. ప్రజల చేత ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. కేవలం ముఖ్యమంత్రి విజయవాడలో కూర్చొని సమీక్షలు చేసి బటన్ నొక్కుతాడే తప్ప వాస్తవ రూపంలో అవి ఆశించిన మేర అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ మూడు సంవత్సరాల పరిపాలనలో జిల్లా రైతాంగం పూర్తిగా దెబ్బతినిందన్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో ప్రభుత్వం రొయ్యల సాగుకు సంబంధించి 29,36 జీవోలు తెచ్చి రొయ్యల రైతాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఈ నెల 30వ తేది కోవూరులో జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను సమిష్టిగా విజయవంతం చేసేలా నాయకులు, కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని కోవూరు నియోజకవర్గ పరిశీలకులు జి. కన్నబాబుతెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే పోలంరెడి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డిలు ప్రసంగించారు. టీడీపీ నేతలు జి. రవీంద్రరెడ్డి, ఏ. శివారెడ్డి, పి. వంశీకృష్ణ, పి.ప్రసాద్, పి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఇంతా మల్లారెడ్డి, కె. సుధాకర్‌రెడ్డి, కె. సునీల్‌రెడ్డి కృష్ణచైతన్య, బాల రవి, నాటకరాణి వెంకట్, విజయ్ కుమార్, వెంకటరమణ మ్మ, హరిబాబు, గోవిందు, శ్యామ్, ప్రసాద్, తదితరులు ఉన్నారు

## సోలార్ స్ట్రీట్ లైట్లపై ప్రశ్నించిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి



**నెల్లూరు కార్పోరేషన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త** పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు దేశంలోని మారుమూల గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాలలో సోలార్ సీ ట్లైట్లు ఏర్పాటును అందించే అటల్‌జో్యతియోజన కోవిడ్-19లో మహ్మారి కారణంగా ఏప్రిల్ 2020లో నిలిపివేయబడిందని ఆయన ప్రశ్నించారు. ఎంపి ల్యాండ్స్ పండ్‌లు కొంత భాగం అయినా ఈ పథ కింద ఉపయోగించబడిందా ,ఎంపిల్యాడ్స్ స్కీమ్ పునరుద్దించబడుతున్న దృష్ట్యా మరియు కోవిడ్ మహ్మారి నియంత్రణలో ఉన్నందున అటల్‌జ్యోతియోజనను పునఃప్రారంభించాలని మంత్రిత్వశాఖ పరిశీలిస్తుదా అని అన్నారు. అటల్ జ్యోతి యోజన పేస్-1, పేస్-2 పేర్కున లక్ష్యాలు సాధించిన పురోగతి దేశంలోని వీధిదీపాలను సోలార్ వీధిదీపాలతో బర్తీ చేయాలని అంచనావేసిన దీపాల సంఖ్య వాటిలో ఇప్పటి వరకు ఎన్ని మార్చబడ్డాయో తెలపమని ప్రశ్నించారు. అందు కుగాను స్పందించి కేంద్రమంత్రి ఆర్‌కె సింగ్ అటల్‌జ్యోతియోజన, సోలార్ స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభు త్వం నుండి 75 శాతం నిధుల సహకారంతో బ్యాలెన్స్ 25 శాతం ఎంపి ల్యాడ్స్ ఫండ్ నుండి నిధుల సహ కారంతో అందిస్తుందని వివరణ ఇచ్చారు. కోవిడ్ -19 వ్యాప్తి కారణంగా ఎంపిల్యాడ్స్ పండ్‌ను రెండు సంవత్సరాలు అంటే ఫైనాన్స్ ఇయర్ 2020 నుండి 21 వరకు మరియు ఫైనాన్స్ ఇయర్ 2021 నుండి 22 నిర్వహించ కూడదని ప్రభుత్వం నిర్ణయించింది. అటల్‌జ్యోతియోజన పథకం ఎంపిల్యాడ్స్ ద్వారా పాక్షికంగా నిధులు సమకూర్చబడినందున 1-4-2020న నిలిపివేయబడింది. ప్రస్తుతం అటల్‌జ్యోతి యోజనను కొనసాగించే ప్రతిపాదన లేదు. అయితే మినిస్ట్రీఆఫ్ న్యూ అండ్ రెన్యూబుల్‌ఎనర్జీ ,సోలార్ స్ట్రీట్ లైట్ల ఇన్‌స్టాలేషన్ కవర్ చేసే పథకం కోసం ఎంపి ల్యాడ్స్ ఫండ్ సహకారంతో ఇఎస్‌సి ప్రతి పాదనను పంపిణి చేసింది. అటల్‌జ్యోతి యోజన పేస్-1 కింద, సోలార్ స్ట్రీట్ లైట్ల సంస్థాపనకోసం ఎంపిల్యాడ్స్ పండ్ వినియోగం ద్వారా దేశవ్యాప్తంగా ఆయా జిల్లాలకు జారీ చేసిన వీధిదీపాల సంఖ్య లక్ష 45వేల 7కు గాను అమలు చేసి ఏజన్సీ ఇఇఎస్ఎల్ లక్ష 35 వేలా 3 వందల 93 సోలార్ వీధిదీపాలు ఏర్పాటు చేసినట్లు నివేదించింది. అదే విధంగా అటల్‌జ్యోతి యోజన పేస్-2 కింద మంజూరు చేసిన లక్ష 50 వేల 26 సోలార్ స్ట్రీట్ లైట్లకు గాను లక్షా 37 వేల 226 సోలార్ స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు చేసినట్లు నివేదించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటల్‌జ్యోతి యోజన పేస్-2 కింద జిల్లా అధికారుల ద్వారా మంజూరు చేయబడిన సోలార్ స్ట్రీట్ లైట్ల సంఖ్య 5వేల 5 వందలకుగాను 5వేల 5 వందలు మార్చబడ్డాయి. ప్రస్తుతం ఇప్పటికే గ్రిడ్‌తో కనకట్ చేయబడిన వీధిదీపాలను సోలార్ వీధిదీపాలతో భర్తీ చేయడానికి మంత్రిత్వశాఖఏపథకాన్ని అమలు చేయడం లేదని తెలిపారు.